





keratam.in

www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

క్రిస్మస్ శుభాకాంక్షలు



## టీఎస్ ఆర్టీసీ పరిరక్షణే

# ప్రభుత్వ ధ్యేయం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

టి.ఎస్.ఆర్టీసీ బాగుండాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాలుగా తన వంతు సహకారం అందిస్తున్నారని, ఈ మేరకు బడ్జెట్‌లో ప్రణాళిక కింద రూ.1500 కోట్లు, ప్రణాళికేతర కింద మరో రూ.1500 కోట్లు కేటాయించి ప్రభుత్వం ఆదుకుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకొచ్చిన టి.ఎస్.ఆర్టీసీ కొత్త సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై శనివారం ఘనంగా జరిగింది. ఈ కొత్త సూపర్ లగ్జరీ బస్సులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు %=ుజ% సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ గారు, మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనర్ గారితో కలిసి లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ బస్సుల్లో ప్రయాణికులకు కల్పిస్తున్న సదుపాయాలను మంత్రి పరిశీలించారు. సూపర్ లగ్జరీ బస్సు ప్రత్యేకతలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన 51 బస్సులతో కలిపి దాదాపుగా 760 కి పైగా బస్సులు రాబోయే 3 నెలల కాలంలో అందుబాటులోకి రాబోతున్నాయని అన్నారు. వివరాలు **లోపలి పేజీలో**



# క్రిస్మస్ వేడుకల్లో మల్లు నందిని




**మధిర, కెరటం న్యూస్**

ఏసుక్రీస్తు పుట్టిన రోజు క్రిస్మస్‌ను పురస్కరించుకుని స్థానిక ఆర్‌సీఎం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా 21వ డివిజన్ అధ్యక్షుడు కోటా నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ, గుప్తా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు షేక్ జహంగీర్, బోల్లెద్దు రాజేంద్ర, ఆదిములం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, యాదాల బెనర్జీ, శ్రీరామ్ చంద్ర, యాగప్ప పాల్గొన్నారు.



## అరుణోదయ నాగన్న పోరు పాటను

# జయప్రదం చేయండి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో ఈనెల(రేపు)26న భక్త రామదాసు కళాక్షేత్రంలో అరుణోదయ నాగన్న పోరు పాట జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవ సంస్కృత ఉద్యమంలో సుదీర్ఘకాలంగా దాదాపు 48 సంవత్సరాలు తన పాట ద్వారా ప్రజల్ని చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాలకు అండగా ఉంటూ నిస్వార్థ జీవితాన్ని గడుపుతున్న అరుణోదయ నాగన్న పోరు పాటను సమీక్షించుకుందాం! సన్మానించుకుందాం! అనే కార్యక్రమాన్ని నాగన్న మిత్రులుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజా విప్లవ కవులు లోక కవి అందెశ్రీ, జయరాజు (ప్రకృతి కవి), విమలక్క ( అరుణోదయ), డా "ఖాసిం, ఏనునూరు రవీందర్, జిలకర శ్రీనివాస్, డా సీతారాం, మచ్చ దేవేందర్ (ద్రావిడ బహుజన), దాస్ మరియు అరుణోదయాలతో పాటు ప్రజా కళాకారులు యేచన సాయి చందు, సాకి, వరంగల్ శ్రీనివాస్, ఏపూరి సోమన్న తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విప్లవ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పర్శ కాకి భాస్కర్, అడ్వకేట్ బి. తిరుమలరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు టి. వేణు, వి.వెంకటేశ్వర్లు, పి. వసంతరావు మరియు బానోతు కిషన్ పాల్గొన్నారు.

## బీజేపీ విధానం

# ప్రభుత్వ ఆస్తుల అమ్మకం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కార్పొరేట్లు, మతోన్మాదులకు తొత్తుగా.. ప్రభుత్వ ఆస్తుల అమ్మకమే ధ్యేయంగా బిజెపి పాలన సాగుతోందని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు ఎం. సాయిబాబు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం వేస్తూ.. పెట్టుబడిదారులకు రూ. 10 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిందన్నారు. స్థానిక సుందరయ్య భవన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగంలో ఉన్న మౌలిక వసతులు అన్నింటినీ విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు 'నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్' స్కీం పేరుతో కట్టబెడుతున్నారని ఆరోపించారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని దెబ్బతీస్తూ... ప్రతిపక్షాలు, బీజేపేతర రాష్ట్ర ప్రభుత్వాలు, చివరకు జర్నలిస్టులపైనా సిబీఐ, ఈడీలతో దాడులు చేయిస్తోందని తెలిపారు. దేశంలో 256 ప్రభుత్వ రంగ సంస్థలు లాభాలతో నడుస్తున్నా వాటిని ప్రైవేటీకరించేందుకు పూనుకుందన్నారు. 40 కోట్ల మంది పాలసీదారులు ఉన్న ఎల్ఐసి అనే సంస్థలో లక్ష కోట్ల వాటాలను బిజెపి ప్రభుత్వం అమ్మేసిందన్నారు. దేశంలో నిత్యావసర వస్తువులు ధరలు పెంచుతూ.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. శ్రామిక ప్రజానీకానికి సంబంధించిన ఏ విషయం కూడా బిజెపి ప్రభుత్వానికి పట్టడం లేదు. వ్యవసాయచట్టాలు, లేబర్ కోడ్ లు, విద్యుత్ చట్టాలు వంటివి దేశప్రయోజనాలకు ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. జనవరిలో ప్రతి ఇంటికీ వెళ్లి బీజేపీ మతోన్మాదం, కార్పొరేట్ విధానాల గురించి వివరిస్తామన్నారు. బిజెపి పై పోరాటం విషయంలో బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరి సరికాదన్నారు. ఈ పోరాటం విధానాల పరంగా ఉండాలని అన్నారు. బిజెపి పై పోరాడే విషయంలో కేరళను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కోటి మందికి పైగా కార్మికులు పనిచేస్తుండగా 8 ఏళ్లుగా వారికి ఎటువంటి వేతన పెంపుదల లేదన్నారు. వ్యవసాయ కార్మికులు, సన్నా చిన్నకారు రైతాంగం, కౌలు రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం చేస్తుందని దుయ్యబట్టారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటీకరణకు వ్యతిరేకంగా నిలబడిందన్నారు. ఆ రాష్ట్రంలో రోజువారి కూలీ రూ. 830 చొప్పున చెల్లిస్తూ ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు దోహదపడుతుందన్నారు. ఇవేవీ లేకుండా తెలంగాణ ప్రభుత్వం సమస్యలపై పోరాడుతున్న సంఘాలు, కార్మికులను అణచివేస్తుండటం సరికాదన్నారు. అటు కేంద్రం కూడా రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 29న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు వేలసంఖ్యలో కార్మికులు తరలాల్సిందిగా సాయిబాబు పిలుపునిచ్చారు. ఈ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఇటీవల సీఐటీయూ రాష్ట్ర నాల్గో మహాసభలు సిద్దిపేట జిల్లాలో నిర్వహించినట్లు యూనియన్ జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వర్లరావు చెప్పారు. ఈ మహాసభలలో 34 తీర్మానాలు చేశామన్నారు. గ్రానైట్ పరిశ్రమను షెడ్యూల్డ్ ఇండస్ట్రీస్ లో చేర్చాలని తీర్మానించినట్లు తెలిపారు. జనవరి 8న హైదరాబాదులో రైతు సదస్సు, జనవరి 3న ఖమ్మం నుంచి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ జాతాను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీలో జిల్లా నుంచి 11 మందికి చోటు లభించిందన్నారు.

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కళ్యాణం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులుగా తుమ్మ విష్ణువర్ధన్, యర్రా శ్రీకాంత్, మూదాం శ్రీను, సిహెచ్ విఠల్, శీలం నర్సింహారావు, పి.రమ్య, బి.కోటేశ్వరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, వై.విక్రమ్, జె. మంగమ్మ ఎన్నికయ్యారన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు తుమ్మా విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు యర్రా శ్రీకాంత్, వై. విక్రమ్, సహాయ కార్యదర్శి ఉపేందర్, దితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలతో

ఖమ్మంలో ప్రాపర్టీ షో సక్సెస్

# భూములకు డిమాండ్


## శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ సీఎం కేసీఆర్ సారథ్యంలో గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతున్న రాష్ట్ర సమగ్రాభివృద్ధితో ఈ ప్రాంత భూములకు అధిక ధరలు పలుకుతున్నాయని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అన్నారు. నమస్తే తెలంగాణ దినపత్రిక, ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీబాలాజీ ఎస్టేట్స్, కనస్ట్రక్షన్స్ తదితర సంస్థలు సంయుక్తంగా ఖమ్మం నగరంలో టిఎన్‌జీఓస్ ఫంక్షన్ హాల్ ఏర్పాటుచేసిన ప్రాపర్టీ షో కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడారు. నమస్తే తెలంగాణ దినపత్రిక విలువలతో కూడిన జర్నలిజానికి ప్రతిరూపంగా విధి నిర్వహణ నిర్వహిస్తూనే సమాజంలో సృజనాత్మకమైన మార్పుకు తనవంతు కృషిని చేస్తున్నారని కొనియాడారు. ఖమ్మం నగరంలో ఒకే వేదికగా వివిధ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలను ఒకే చోటికి చేర్చి వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు అందే విధంగా ప్రాపర్టీ షో కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్పదైన విషయమని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సాధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా భూముల విలువ విపరీతంగా పెరిగిందని గత పాలకుల హయాంలో తెలంగాణ ప్రాంతంలోని భూములకు విలువే లేకుండా పోయేదని కానీ ప్రస్తుతం దానికి భిన్నంగా ఇతర ప్రాంతాల నుండి తెలంగాణలో భూములు కొనుగోలు చేసేందుకు ఎగబడు తున్నారని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో భవిష్యత్తులో సైతం ఇదే స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలతో బిఆర్ఎస్ పాలన కొనసాగుతుందని తెలియజేశారు. అనంతరం ప్రాపర్టీ షో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ వెంచర్ల స్టాల్స్ లను అతిధులతో కలిసి ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాతా మధు వెంట ఖమ్మం అడిషనల్ కలెక్టర్ మధుసూదన్, నమస్తే తెలంగాణ ఎడిటర్ కృష్ణమూర్తి, జడ్పీ చైర్మన్ కమల్ రాజ్, ఖమ్మం నగర మేయర్ నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగ భూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ కుమార్, మార్కెట్ చైర్మన్ ప్రసన్నలక్ష్మి, ఖమ్మం రూలర్ జడ్పిటిసి బెల్లం ఉమా, కార్పొరేటర్ కమర్తపు మురళి, ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవి కిరణ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ చిన్ని కృష్ణారావు, శ్రీబాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి, రఘునాథపాలెం మండలం కుర్ర భాస్కరరావు, వివిధ వెంచర్ల యాజమాన్యం పాల్గొన్నారు.




## సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని

# జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపు



**చింతకాని, కెరటం న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ 98 వ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం కోరుతూ మండల పరిధి లోని నేరడ, కోమట్లగూడెం, వందనం, కోదుమూరు, రాఘవాపురం, బస్వాపురం గ్రామాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26వ తేదీన ఖమ్మంలో రెడ్ షర్ట్ వాలంటీర్ల ప్రదర్శన,బహిరంగ సభ జరుగుతాయని ఆయన తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా అనేక చారిత్రక ఉద్యమాలను నిర్వహించిన ఘనత సిపిఐకి దక్కుతుందన్నారు. అనేక చారిత్రాత్మక పోరాటాలకు వేదికైన సిపిఐ 1925 డిసెంబరు 26న కాన్పూర్ ఆవిర్భావించిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక పోరాటాలను ప్రజల పక్షాన నిర్వహించిందన్నారు. ముఖ్యంగా దేశ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 26వ తేదీ ఉదయం పెవిలియన్ మైదానం నుంచి ఇందిరా నగర్ లోని ఏఐటియుసి సిపిఐ పైలాన్ వరకు రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు ఉంటుందన్నారు. అక్కడే బహిరంగ సభ జరుగుతుందని అయన తెలిపారు. రాష్ట్రంలో సంక్లిష్ట రాజకీయ పరిస్థితులు నెలకొన్నాయని ఇక్కడ అధికారాన్ని చేజిక్కించుకునేందుకు బిజెపి అడ్డదారులు తొక్కుతుందని అయన ఆరోపించారు. ఈడి,ఐటి కేసులతో విపక్షాలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కర్యాచరణను రూపొందించాలని అయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేంద్ర రెడ్డి, మండల కార్యదర్శి పవులూరి మల్లికార్జున్, సహాయ కార్యదర్శి దుసరి గోపాలారావు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి

# పల్లా కిరణ్ సాయం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం ప్రాంతానికి చెందిన కారు డ్రైవర్ వంశీ, ప్రియాంక దంపతుల కుమారుడు హేమంత్ 21 నెలలు బాబు మెదడులో నరం బ్లాక్ అయి కన్ను గుడ్డు ప్రాబ్లమ్ అని వైద్యులు చెప్పారని. అలాగే ఒక కాలు సచ్చు పడిపోయిందని మరో కాలు కూడా ప్రాబ్లం ఉందని వెంటనే ట్రీట్మెంట్ మొదలు పెట్టాలని భారీ ఖర్చుతో కూడుకున్న వైద్యం అందించాలని వైద్యులు చెప్పగా. వెంటనే పల్లా కిరణ్ కుమార్‌ను ఆశ్రయించగా సహృదయంతో ఆర్థిక సహయం అందించారని అలాగే వీలైనంతవరకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తారని ఈ సందర్భంగా పల్లా కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో ఎవరైనా సహాయం చేసే దాతలు ఉంటే ఈ కింది డీటెయిల్స్ కి పంపగలరు. దాతలు అందించే ప్రతి ఒక్క రూపాయిని ఆ బాబు కు ఉపయోగపడేలా దగ్గరుండి చూస్తానని పల్లా కిరణ్ హామీ ఇచ్చారు.

**గూగుల్ పే, ఫోన్ పే నెంబర్లు**
**9059141562, వెగ్గళం జగదీష్, హెడీఎఫ్‌సీ బ్యాంకు,**
**బ్యాంకు ఎకౌంట్ నెంబర్..50100363356582**
**ఐఎఫ్ఎస్‌సీ కోడ్ హెచ్‌డీఎఫ్‌సీ0001631**
**ఖమ్మం**

## ఎమ్మెల్యే సండ్ర క్యాంప్ కార్యాలయంలో

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**సత్తుపల్లి, కెరటం న్యూస్**

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య క్యాంపు కార్యాలయంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు పండగ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దుస్తులను పంపిణీ చేశారు. దైవజనులు(పాస్టర్లు)తో కలిసి కేక్ కట్ చేసి క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ..సర్వమతాలకు సమప్రాధాన్యం ఇస్తున్న సీఎం కేసీఆర్ అన్నివర్గాల పండుగలకు చేయూతనిస్తున్నారన్నారు. సత్తుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు క్రిస్టమస్ పండగ సందర్భంగా కానుకలుగా అందిస్తున్న దుస్తులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు పంపిణీ చేశారు. 2009 నుండి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ప్రతి గ్రామంలోని దైవాజనులకు తమ సొంత ఖర్చులతో మిఠాయిలను పంపి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలు, రంజాన్‌కు ముస్లింలకు దుస్తులు పంపిణీ చేసినట్లుగానే క్రిస్మస్ వేడుకల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుస్తులను పంపిణీ చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వాలు ఎప్పుడు క్రైస్తవులకు ఎలాంటి ఆసరా ఇవ్వలేదని, ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజల కోసం ఉత్తమ క్రైస్తవ భవన్‌ను నిర్మించారని అన్నారు.

# టీఎస్ఆర్టీసీ పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం



**మొదటి పేజీ తరువాయి...**

టి.ఎస్.ఆర్టీసీ పరిరక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతోందన్నారు. ప్రజారవాణా ఆర్టీసీ తోనే సాధ్యం, ప్రగతి రథాలు ఆర్టీసీ తోనే సాధ్యం అని కేసీఆర్ గారు నమ్మి వారు కృషి చేస్తున్నారు అని మంత్రి పువ్వాడ తెలిపారు. కరోనా కాలంలో ఆర్టీసీ ఇబ్బందులను ఎదుర్కోందని, ఆ సమయంలో దాదాపు 1800 కోట్ల నుంచి 2 వేల కోట్ల వరకు ఆదాయం కోల్పోయిందని మంత్రి వివరించారు. ప్రస్తుతం రవాణా రంగంలో నెలకొన్న పోటీని తట్టుకుని ముందుకు వెళ్లడంలో తెలంగాణ ప్రభుత్వ సహాకారంతో యాజమాన్యం అనేక ప్రయత్నాలు చేస్తోందని ఆయన కితాబు ఇచ్చారు. ఎం.డి గా వి.సి.సజ్జనర్, సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ బాధ్యతలు చేపట్టిన తరువాత సంస్థను అభ్యున్నతి వైపుగా తీసుకెళ్లేందుకు పలు ఛాలెంజ్‌లను చేపట్టి వ్యూహాత్మక కార్యచరణతో ముందుకెళ్లు ఆదాయం పెంపు కోసం తమ వంతు ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకుని ప్రజా రవాణా రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి పువ్వాడ సూచించారు. సీఎం కేసీఆర్ చొరవతో ఎలక్ట్రిక్ బస్సులు కూడా త్వరలో రాబోతున్నాయని, కొత్త బస్సులు రావడంతో మొత్తం 10వేల బస్సులతో నాటి రోజులు మళ్లీ పునరావృత్తం కాబోతుందన్నారు. ఆర్టీసీని వ్యాపార దృక్పథంతో చూడకుండా సేవా భావంగా చూడాలని వారు కోరారు. బస్సుల్లో ప్రయాణించి సంస్థను ఆదరించడానికి అందరూ తమవంతు కృషి చేయాలని, అప్పుడే సంస్థ పురోభివృద్ధి సాధించగలదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు టి.ఎస్.ఆర్టీసీ అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు కేటాయించి ఆదుకున్నారని గుర్తు చేశారు. పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సూచించినట్లుగా త్వరలోనే డబుల్ డెక్కర్ బస్సులో హైదరాబాద్ నగర ప్రయాణీకులకు అందుబాటులోకి రానున్నాయన్నారు. గడిచిన ఒకటిన్నర సంవత్సరాలుగా ఆర్టీసీ ప్రజలకు ఇతోధికంగా సేవలు అందించడమే కాకుండా, తమ పరిధిని కూడా విస్తరించుకుందని చెప్పారు. చరిత్ర లో కొత్తగా ఇన్ని బస్సులు ఎప్పుడూ ఒకే సారి అందుబాటులోకి రాలేదన్ని ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో సాధ్యం అయిందని మంత్రి అన్నారు. డీజిల్ బస్సులను ఎలక్ట్రికల్ బస్సులు గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ముందు రాజధాని నగరం హైదరాబాద్ లో ప్రవేశపెట్టి, త్వరితగతిన జిల్లాల్లో కూడా అందుబాటులోకి తీసుకొని వస్తాం అని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు.

**టి.ఎస్.ఆర్టీసీని ఆదరించండి**
**- సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎం.ఎల్.ఎ**

తెలంగాణ వచ్చినప్పటి నుంచి కొత్తగా 2,800 బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని, త్వరలో 710 బస్సులు రాబోతున్నాయని సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కోసం తార్నాక ఆసుపత్రిని ఆధునిక హంగులతో తీర్చిదిద్ది ఆరోగ్య సదుపాయాలను మరింత మెరుగుపరచడం జరిగిందన్నారు.

**వృద్ధి వైపు దిశగా సంస్థ పయనం - ఎం.డి శ్రీ వి.సి.సజ్జనర్, ఐ.పి.ఎస్**

కోవిడ్ మహమ్మారి సమయంలో ఆర్టీసీ ఇబ్బందులు ఎదుర్కొని ప్రస్తుతం వృద్ధి వైపు సాగుతుందని చెబుతూ రానున్న కాలంలో మరో 560 బస్సులు, అందులో 10 డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. అశోక్ లేలాండ్, ఎం జి ఆటో మొబైల్స్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తదితర బ్యాంకులు ఆర్టీసీకి సహకరిస్తూ వస్తుయంటూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో రవాణా, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, సంస్థ చీఫ్ ఆపరేటింగ్ అధికారి డా.రవిందర్, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్దా ప్రకాశ్ తో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్, శ్రీ పురుషోత్తం, యాదగిరి, వెంకటేశ్వర్లు, చీఫ్ మేనేజర్ (ఎఫ్ అండ్ఎ) పుష్ప కుమారి, చీఫ్ పర్సనల్ మేనేజర్ కృష్ణకాంత్, సి.ఎం.ఇ రఘునాథ రావు, సి.టి.ఎం.(ఎం అండ్ సి) విజయ కుమార్, సి.టి.ఎం. జీవన్ ప్రసాద్, అశోక్ లేలాండ్ హెడ్ మోహన్ కె, ఎం.జి ఆటోమోటివ్స్ (బస్ అండ్ కోచ్) ఎం.డి శ్రీ అనిల్ ఎం కామత్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు ఆధ్వర్యంలో

# బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో పిండి ప్రోలు గ్రామం నుండి (20) కుటుంబాలు..బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామం పిండిప్రోలు గ్రామం నుండి (20) కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్సీ స్వయంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామం నుండి 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో కేసిఆర్ సహకారంతో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అదేవిధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్సీగా గెలుపొందిన తాను ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతూ తన సొంత గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అవకాశం కలిగించారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమాలు అందిస్తూ అందరిని ఆదుకుంటున్న ఏకైక నాయకుడు కేవలం కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ సంక్షేమ పాలనకు మద్దతు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయానికి దోహద పడాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి ఎలాగైతే కేసీఆర్‌తో సాధ్యమైందో భవిష్యత్తులో దేశ భవిష్యత్తు సైతం కేసీఆర్‌తోనే మారబోతుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వివిధ కుటుంబాలకు వారు శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో చామకూరి నాగభూషణం, ఉపేందర్, వెంకటేష్, రవి, శంకర్, లింగస్వామి, జాన్ కుమార్, రమేష్, నాగార్జున, నాగమణి, ఉపేందర్, వెంకట్, ప్రవీణ్, నరసింహారావు, బాబు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బాషబోయిన వీరన్న, డిసిసిబి జిల్లా డైరెక్టర్ చావా వేణు, తిరుమలాయపాలెం పి ఏ సి యస్ వైస్ ఛైర్మన్ చామకూరి రాజు, పోట్ల శ్రీను, పిండిప్రోలు గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, తిరుమలాయపాలెం సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దూదిమట్ల శ్రీనివాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నామ అందరివాడు

**బోనకల్, కెరటం న్యూస్**

తెలంగాణ అభివృద్ధి కోసం పార్లమెంట్లో అలుపెరగని పోరాటం చేస్తున్న ఎంపీ నామ నాగేశ్వరరావుకు మనమంతా అండగా ఉండి, కడుపులో పెట్టుకుని కాపాడుకోవాలని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో క్రిస్మస్ పండుగను పురష్కరించుకుని నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో 180 మంది ఆటో కార్మికులకు యూనిఫాం ( ఖాకీ చొక్కాలు ) పంపిణీ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు అధ్యక్షన జరిగిన కార్యక్రమంలో నల్లమల మాట్లాడారు. ఎంపీ నామ కార్మిక పక్షపాతి అన్నారు. ఆయన అందరికీ ఆత్మ బంధువు అన్నారు. ప్రజలందరికీ ముఖ్యంగా రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల వారి వెతలు గురించి నామ నిత్యం తాపత్రయ పడుతుంటారని చెప్పారు. వారికి ఏదో మేలు చేయాలని కోరుకుంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆటో కార్మికులకు యూనిఫాం అందజేస్తూనే ఉన్నారని అన్నారు. ఆయన పార్లమెంట్లో ఉన్నా ఉమ్మడి జిల్లా ప్రజల గురించే ఆలోచిస్తుం టారని అన్నారు. పేదలకు ఎప్పుడూ అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నామాను కడుపులో పెట్టుకుని కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందన్నారు. ఇటు ఎంపీగా అటు తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో స్థాపించిన ట్రస్ట్ ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘనత ఎంపీ నామకే దక్కుతుం దన్నారు. సొంత డబ్బులు ఖర్చు చేసి, మరీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చరిత్ర నామాది



అన్నారు. పేదలంటే ఆయనకు ఎంతో మక్కువ అన్నారు. ట్రస్ట్ నుంచి పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారని, నేడు వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు. పలు గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడంతో పాటు బోర్లు, ఇలా ఎన్నో చేశారని అన్నారు. ఆటో కార్మికులకు, హమాలీలకు అవసరమైన ఖాకీ చొక్కాలను ప్రత్యేకించి, తయారు చేయించి, ఉమ్మడి జిల్లాలో వేలాది మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు.క్రిస్మస్ సందర్భంగా ఆటో కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి, మళ్లీ యూనిఫాం పంపిణీ చేయాలని చెప్పి ఇక్కడకు పంపారని నల్లమల తెలిపారు. సమన్య చెప్పగానే వెంటనే స్పందించి పరిష్కరించే మనస్తత్వం నామాది అన్నారు.అందుకు ఉదాహరణ సీఎం ఆర్ ఎఫ్ అన్నారు. దరఖాస్తు రాగానే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, లేఖలు పెట్టి, సాయం సత్వర మంజూరుకు ఆయన చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. ఆయన చేసిన కృషి ఫలితంగా నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సిమెంట్ రోడ్లతో గ్రామాలు సరి కొత్త రూపు సంతరించుకున్నాయని అన్నారు. అలాగే కేంద్రంతో పోరాడి, జిల్లాకు జాతీయ రహదారులు అంతర్గత రహదారుల అభి వృద్ధికి చేసిన, చేస్తున్న కృషి మాటల్లో చెప్పలే మన్నారు. తాజాగా ఖమ్మం-అశ్వారావుపేట గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి సంబంధించి ప్రజల ఇబ్బందులను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్ళి, పరిష్కారానికి కృషి చేసిన సంగతి తెలిసిందేనని నల్లమల పేర్కొన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గురించి ఎన్నైనా చెప్పవచ్చుని పేర్కొన్నారు. పార్లమెంట్లో పార్టీ నాయకునిగా తెలంగాణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తూ గర్జిస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇతర విభజన హామీలు సాధన కోసం నిత్యం పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్న సంగతి మనందరికీ తెలిసిందేనని అన్నారు. అలాంటి నాయకుడి కోనం మనమంతా అండగా నిలబడి, రానున్న ఎన్నికల్లో మళ్ళీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని నల్లమల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, పార్టీ మండల కార్యదర్శి మోదుగు నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, నాయకులు తన్నీరు రవికుమార్, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, పార్టీ కార్మిక విభాగం మండల అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు తదితరులతో పాటు పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## భద్రాచలం సమస్యలను
# రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాలి




**భద్రాచలం కెరటం న్యూస్**

స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం నందు జరిగిన అఖిలపక్ష సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాల్సిన ఏడు అంశాలను గుర్తించడం జరిగినదని 1 భద్రాచలానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలపాలని,2 పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైల్వే లైన్ ను పొడిగించాలని, 3 గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని,4 భద్రాచల టెంపుల్ ని రామాయణ సర్క్యూట్ లో చేర్చి నిధులు కేటాయించాలని, 5 భద్రాచలం టెంపుల్ కు ప్రత్యేక నిధులు కేటాయించాలని, 6 భద్రాచలం మూడు పంచాయతీలుగా విభజిస్తూ చేసిన జీవో 45 ను రద్దు చేయాలని, 7 భద్రాచల పట్టణాన్ని ఒక ప్రత్యేకమైన పట్టణంగా గుర్తించి అభివృద్ధికి నిధులు కేటాయించాలని తదితర డిమాండ్లతో రాష్ట్రపతిని కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వాలని అఖిలపక్షం నిర్ణయించింది, అఖిలపక్ష సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అరికెల తిరుపతిరావు, వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లు వెంకటరెడ్డి, ప్రజాపంద జిల్లా నాయకులు కెచ్చల కల్పన, తెలుగుదేశం నాయకులు మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీ కమ్మంపాటి సురేష్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు చారుగల్ల శ్రీనివాస్ కెమిస్ట్రీస్ అసోసియేషన్ కార్యదర్శి పి సోమశేఖర్ లైన్స్ క్లబ్ సెక్రటరీ దాట్ల రాజు ట్రెజరర్ నరసింహ చారి సీనియర్ నాయకులు బీబీజే తిలక్ జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక సున్నం గంగ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరం వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, ఎన్ లీలావతి పట్టణ కమిటీ సభ్యులు ఐద్వాఅధ్యక్ష కార్యదర్శులు యు జ్యోతి, డి లక్ష్మి, గిరిజన సంఘం, కార్యదర్శి కుంజా శ్రీను, సీఐటీయూ నాయకులు, నాగరాజు, జి లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు భూపేందర్, ఆవాజ్ నాయకులు ఫిరోజ్, తదితరులు పాల్గోన్నారు.

# కూసుమంచిలో పొంగులేటి పర్యటన





**కూసుమంచి: కెరటం న్యూస్**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మల్లెపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రవి తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, బారీ భద్రం, బి.ఉపేందర్, వీరారెడ్డి, చాట్ల సత్యనారాయణ, వీరభద్రం, వేముల శ్రీను, గోవిందరావు, కనకయ్య, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

### విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి
## భద్రాద్రి నియోజకవర్గ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్

**చర్ల, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో యునివర్సిటీ స్థాయి నుండి పాటశాల స్థాయి వరకు,రాజధాని నుండి గ్రామ స్థాయిలో పాటశాల లో చదువుకునే విద్యార్థులు అనేక సమస్యలతో సతమవుతుంటే విద్యా శాఖ ఉందా లేదా అన్నట్లు,సంభందం లేనట్లు, వ్యవహరించడం సిగ్గుచేటని బిట్ర గుంట క్రాంతి కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ చర్ల మండల అధ్యక్షులు నక్కా కన్నారావు అధ్యక్షతన మండల కేంద్రం లో జరిగిన సమావేశం లో నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో బాసర ట్రిబులైటీ విద్యార్దులు పలు సమస్యలతో, అలాగే విద్యాశాఖ మంత్రి సొంత జిల్లా లో ఇబ్రహీంపట్నం కేజీబీవీ పాఠశాలలో టాయిలెట్ల సమస్యల అని,పురుగుల భోజనాలు, త్రాగే నీటి లో పురుగులు అని,అదేవిధంగా తెలంగాణ యునివర్సిటీలో ఒక్కో గది లో 10 నుండి 15 మంది బాలికలను ఉంచడంతో వసతి సమస్య అని ఇలా అనేక సమస్యలతో రోడ్లెక్కడం జరుగుతున్నదని అన్నారు. ఇప్పుడు తాజాగా హనుమకొండ జిల్లాలో కమలాపూర్ మండలం లో మహాత్మా జ్యోతి రావు పూలే సంక్షేమ పాఠశాలలో ఒక విధ్యార్థి పాఠశాల బాత్రూమ్లో మగ బిడ్డకు జన్మనివ్వడం, అది ఆలస్యం గా వెలుగు లోకి రావడం విద్యాశాఖ పని తీరుకి అద్దం పడుతుందని అన్నారు..ఈ సంగటన పై విచారణ చేపట్టి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండు చేసారు. ఇటువంటి సంఘటనలు విద్యావ్యవస్థ ను అభాసుపాలు చేస్తున్నాయని..మరో వైపు ఉపాద్యాయుల కొరత, విద్యా వాలంటీర్లు లేక పోవడం,అనేక ఉపాద్యాయ ఖాళీలు ఉండటంతో ఉపాధ్యాయుల కోసం విద్యార్థుల ధర్నాలు చేయడం, అలాగే పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నా కనీసం వాళ్లకి పరీక్ష విధానం తెలియక పోవడం,అయ్యో మయ్యం లో పదవ తరగతి విద్యార్దులు ఉండటం.సమస్యలను పట్టించుకోకుండా విద్యాశాఖ కే సమస్యగా మారిన మంత్రి రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బాజాపా నాయకులు పుగాకు పూర్ణ చందు, ఆలెం సమ్మయ్య,సాధం లోఖనాథం,పగడాలశ్రీధర్,సంతపురి రేశ్,మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న,హుస్సేనుద్దీన్, సోమరాజు ఉన్నారు.



## గ్రామీణ వైద్యులకు
## ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలి




**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామీణ వైద్యులకు అందజేయాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నేలకొండపల్లిలోని రావెళ్ల భవనంలో సంఘం మండల అధ్యక్షులు మోహన్ మియా అధ్యక్షతన సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 65 శాతం మంది ప్రజలు రోగులు గ్రామీణ వైద్యులపైనే ఆధారపడుతున్నారన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులకు రక్షణ లేదని ప్రభుత్వం వారికి రక్షణ కల్పించాలన్నారు. సిపిఐఎం మండల కమిటీ నూతక్కి గంగాధర్ రావు ట్రస్టు ఆధ్వర్యంలో వచ్చే జనవరి నుంచి ప్రతి నెలా రెండో ఆదివారం స్థానిక రావెళ్ల భవనంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలకు గ్రామీణ వైద్యుల సహకారంతో పాటు స్వచ్ఛందంగా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా కార్యదర్శి వి వీరాచారి, మండల గౌరవాధ్యక్షుడు జిడుగు రాంబ్రహ్మం, మండల కార్యదర్శి రవి, సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, సంఘం మండల నాయకులు రాంబాబు, తానీషా, అహ్మద్, సాంబమూర్తి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని మల్లెపల్లి గ్రామం, నేలకొండపల్లి మండలంలో చెన్నారం, మంగ్రాజుపల్లి, కొత్తూరు, నేలకొండపల్లి, కొత్తకొత్తూరు గ్రామాల్లో పర్యటించారు. అదేవిధంగా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలోని కట్టకూరు, లక్ష్మీపురం గ్రామాల్లో, ఖమ్మం నియోజకవర్గం ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఇటీవల మృతిచెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురిని పరామర్శించి ఓదార్చారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. అదేవిధంగా ఇటీవల వివాహం చేసుకున్న పలు నూతన జంటలను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

## రాష్ట్రపతి పర్యటనకు
## ప్రతి ఒక్కరు సహకరించాలి జిల్లా కలెక్టర్ అనుదీప్



**భద్రాచలం, కెరటం న్యూస్**

ఈనెల 28వ తారీకున భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము భద్రాచలం పర్యటిస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు అధికారులు పోలీస్ శాఖ వారు పాత్రికేయులు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి రాష్ట్రపతి పర్యటనకు ఎటువంటి అవరోధాలు కలగకుండా సహకరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దూరిసెట్టి అనుదీప్ కోరారు శనివారం నాడు రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రాచలంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు ముందుగా రామాలయం ప్రాంత ప్రాంతాన్ని అనంతరం రాష్ట్రపతి కేంద్ర ప్రసాదం నిధులను శంకుస్థాపన చేయనున్న ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 27 28 తారీకుల్లో భద్రాచలం సారపాక ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలియజేశారు ఇతర ప్రాంత వ్యక్తులని 26 తారీకు నుండి భద్రాచలం లోకి అనుమతి ఇవ్వద్దని ఆయన అధికారులను సూచించారు అదేవిధంగా తెలియని వ్యక్తులకి ఎవరూ ఆశ్రమం కల్పించద్దని ఇంటి యజమానులకు ఆయన కోరారు రాష్ట్రపతి పర్యట నేపథ్యంలో భద్రాచలంలో కఠినమైన ఆంక్షలు ఉంటాయని రెండు రోజులపాటు ప్రజల సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు జిల్లా కలెక్టర్ వెంట ఏఎస్పీ రోహిత్ రాజ్ దేవస్థానం ఈవో బి శివాజీ పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ తో పాటు రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు

# సమ్మెకు దిగివచ్చిన ప్రభుత్వం

## సమ్మె విరమించిన హమాలీ కార్మికులు




**భద్రాచలం కెరటం న్యూస్**

2022 ఆగస్టు నెలలో జిసిసి సివిల్ సప్లై హమాలీ కార్మికుల దిగుమతి ఎగుమతి రేట్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది ఈ ఒప్పందం అమలుకు సంబంధించి జీవో ఇవ్వకుండా నాలుగు నెలలు పాటు జరిగిన జాప్యానికి నిరసనగా సిఐటి యు ఆధ్వర్యంలో జిసిసి సివిల్ సప్లై హమాలీల్లో పని చేస్తున్న ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని జాయింట్ యాక్షన్ కమిటీగా గత 11 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. కార్మికులు చేపట్టిన సమ్మెకు ప్రభుత్వం దిగివచ్చి యూనియన్ల నాయకులతో చర్చించి 24 12 2022న ప్రభుత్వం జీవో నెంబర్ 12 ను విడుదల చేసింది. అమాలి కార్మికులకు ఎగుమతి దిగుమతి చార్జీలు కింటాకు 22 రూపాయల నుంచి 26 రూపాయలకు యూనిఫామ్ కుట్టుకూలీ వెయ్యి రూపాయలు నుండి 1300 కు దసరా పండుగ ఇచ్చే స్వీట్ 700 నుండి 800 కు దసరా పండుగ సందర్భంగా ఇన్సెంటివ్ 5500 నుండి 6000 రూపాయలకు పెంచుతూ జరిగిన ఒప్పందాన్ని అమలుపరుచుటకు జీవో నెంబర్ 27 లో మార్గదర్శకాలను విడుదల చేయడం జరిగింది. ఈ ఒప్పందం 2022 జనవరి నుండి అమలు కావలసి ఉన్నందున జనవరి 2022 నుండి 2022 డిసెంబర్ వరకు పెరిగిన రేట్లు సంబంధించి రావలసిన బకాయిలను ఎరియర్స్ రూపంలో 2023 జనవరి 7 8 తేదీలలో ఏరియాస్ బకాయిలు మొత్తం చెల్లిస్తామని సివిల్ సప్లై కమిషనర్ పేర్కొన్నారు. అదేవిధంగా పిఎఫ్ ఈఎస్ఐ అమలుపై డిసెంబర్ 28వ తేదీన కార్మిక సంఘాల ప్రతినిధులతో జాయింట్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమావేశం అనంతరం పిఎఫ్ అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు. వేతన ఒప్పందం అమలు జీవో విడుదల చేసి ఇతర సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చి అమలకు సంబంధించిన కార్యాచరణను ప్రభుత్వం ప్రకటించినందున 11 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెను విరమిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి జిసిసి హమాలీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం తెలిపారు. భద్రాచలం జిసిసి డి ఎం కార్యాలయం వద్ద జిసిసి అధికారులు అకౌంటెంట్ దీపు లాల్ గోడౌన్ ఇంచార్జ్ వెంకట్రాజ్యం జీవో కాపీలను సిఐటియు అమాలి యూనియన్ నాయకులకు అందజేసి సమ్మె విరమించాలని కోరాటం జరిగింది. సిఐటియు జిసిసి హమాలీ యూనియన్ నాయకులు సమ్మె విరమించినట్టు ప్రకటించారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని భవిష్యత్తులోనూ హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు సాధన కోసం ఇన్సూరెన్స్ పెన్షన్ సౌకర్యాల కోసం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని హమాలీ కార్మికులకు సిఐటియు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు ప్రసాదరావు, శేషు, రంగనాథ్, ఏ శ్రీను, రామారావు, అరుణ్ కుమార్, వీర్రాజు, సురేష్, వెంకటేశ్వర్లు, వినయ్, మోహన్ రావు, లోకేష్, ముక్తేశ్వరరావు, వీర్రాజు, పాల్గొన్నారు.

# కొండరెడ్ల గ్రామాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాచలంలోని ఐటీడీఏ పరిధిలోని కొండరెడ్ల గ్రామాలకు అన్ని రకాల మౌలిక వసతులతో పాటు ,కొండ రెడ్ల కుటుంబాల మహిళలకు, చిన్నారులకు, ఆరోగ్యపరంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేక నిధులతో వారి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ఏపీ ఓ జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శనివారం నాడు చాంబర్లో కొండ రెడ్ల అభివృద్ధి అధికారి మరియు గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల కొండరెడ్ల బృందాలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గ్రామాల లోని కొండరెడ్ల కుటుంబాలకు మరియు వారి జీవనోపాధి కి గ్రామాలలో జిసిసి ద్వారా డిఆర్డిపోలు, అంగన్వాడి సెంటర్లు, ట్రైకార్ ద్వారా రుణాలు ,గ్రామాలకు రోడ్డు సౌకర్యం, స్వచ్ఛమైన మంచినీరు కొరకు ఆర్వో ప్లాంట్స్ ,గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు, గిరి పోషణ ద్వారా పౌష్టికారమైన ఆహారం అందించడం ,రక్తహీనత లేకుండా చూడడానికి ప్రతిరోజు ఆ గ్రామాలలో వైద్య సౌకర్యం అందించడం ,పాఠశాలల్లో ఫర్నిచర్ తోపాటు ,పాఠశాలలో చదివే పిల్లలకు యూనిఫామ్, ఆట వస్తువులు ,నిరుద్యోగులైన కొండ రెడ్ల కు సంబంధించిన యువకులకు హ్యాండీక్రాఫ్ట్ రుణాలు, గ్రామాలలో ఇండ్లు, ట్రాక్టర్లు ,కార్లు ,ఇతర ఆర్టికల్స్, గుబ్బల మంగి గ్రామంలోని అమ్మవారి దేవస్థానం దగ్గర 10 షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి వారి జీవనోపాధికి అన్ని సమకూర్చడం జరిగిందని అన్నారు. ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పొట్రు గారి ప్రత్యేక చొరవతో అన్ని గ్రామాలకు అన్ని రకాల వసతులతోపాటు పాఠశాలల్లో చదివే చిన్నారులకు మరియు పై చదువులు చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేకమైన ఆర్థిక సహాయం సమకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈనెల 28 నాడు భారత రాష్ట్రపతి భద్రాచలం పర్యటన సందర్భంగా గిరిజనులతో ప్రత్యేక సమావేశం ఉన్నందున కొండరెడ్ల గ్రామాల్లోని కొండ రెడ్లకు సంబంధించిన ప్రతినిధులను పిలిపించి ఆమెతో కొండరెడ్ల గ్రామాలకు ఇంకా కావలసిన సౌకర్యాల గురించి రాష్ట్రపతి గారికి తెలియజేసి ఆ గ్రామాల యొక్క సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ సమావేశం భారత రాష్ట్రపతి గారి దృష్టికి కొండ రెడ్ల గ్రామాల కు సంబంధించిన సమస్యలు, వసతులు గురించి విన్నవించడానికి ఈ కొండ రెడ్ల బృందానికి వివరించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సురేష్ బాబు ,పూసుకుంట సర్పంచ్ ఉమ్మల దుర్గ మురళి రమేష్ ,కొండరెడ్ల గ్రామాల బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యకాస బహిరంగ సభా స్థలి పరిశీలన



**ఖమ్మం, కెరటం న్యూస్**

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈనెల 29న ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ లో నిర్వహించే బహిరంగ సభాస్థలిని సీపీఐ (ఎం) నేతలు శుక్రవారం పరిశీలించారు. ఈ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ హాజరుకానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు సుమారు లక్షమంది వచ్చే అవకాశాలు ఉండటంతో దానికి తగిన రీతిలో ఏర్పాట్లు ఉండాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సూచించారు. సభా ప్రాంగణంలో వేదిక ఎటువైపు, ఎలా ఉండాలి? అనే అంశాలుపై పార్టీ నేతలతో గ్రౌండ్ లోనే కొద్దిసేపు ముచ్చటించారు. బహిరంగ సభ ముఖ్య అతిథి ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబట్టి తగిన భద్రత కల్పించేలా పోలీసులను సంప్రదించాలన్నారు. తమ్మినేని వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం ఉన్నారు.

# క్రైస్తవలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## మరియు బాక్సింగ్ డే శుభాకాంక్షలు ఐటిడిఎ పిఓ



**భద్రాచలం కెరటం న్యూస్**

ఏజెన్సీ ఏరియాలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో ఆదివాసి కుటుంబాలకు మరియు గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు సేవలందిస్తున్న క్రైస్తవ ఉద్యోగులకు మరియు వారి కుటుంబాలకు క్రిస్మస్ పండగ మరియు బాక్సింగ్ డే శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గౌతంపో ట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. క్రిస్మస్ పండుగ మరియు బాక్సింగ్ డే ను తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మీ యొక్క సేవలు ఆదివాసి కుటుంబాలకు మరియు విద్యార్థినీ విద్యార్థులకు వారి యొక్క భవిష్యత్తుకు పాటుపడాలని కోరుకుంటూ మరి ఒకసారి పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

## కలిసికట్టుగా శ్రమిస్తేనే విజయం

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ యస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు శనివారం నాడు రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎండోమెంట్ రామకృష్ణం రాజు నివాసంలో విందు కార్యక్రమానికి హాజరయ్యారు. వారు వచ్చిన నేపథ్యంలో వివిధ మండలాల నుంచి బి ఆర్ యస్ పార్టీ నాయకులు, పలువురు ముఖ్య నాయకులు వారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో భద్రాచలం నియోజకవర్గ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు తీసుకువెళ్లాలన్నారు. భద్రాచలంలో పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో పర్యటించి అందరి సహకారంతో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికలలో పార్టీ విజయం సాధించడానికి ప్రతి కార్యకర్త పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రతి కార్యకర్తను బి ఆర్ యస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన అన్నారు.

# త్యాగానికి మారుపేరు క్రిస్మస్

**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటు నందు గల త్రివేణి పాఠశాల నందు ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు, పిల్లలకు జీసస్, మేరీమాత, క్రిస్మస్ తాత(శాంటా క్లాసా), వేషధారణలు వేయించినారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా యొక్క వేడుకలను జరుపుకున్నారు, స్కూల్ ప్రిన్సిపల్ జంగాల మంజుల మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం గురించి పశువుల పాకలో జన్మించినటువంటి ఏసుక్రీస్తును గొర్రెల కాపరులు చూచుట ఏసుక్రీస్తు జన్మదినం ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను సోదరీ సోదరీమణులు ఏ విధంగా జరుపుకుంటారు ప్రేమకు త్యాగానికి మారుపేరే జీసస్ జన్మదినమని తెలియ చెప్పినారు. ఈ యొక్క కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కానుమిల్లి విమలాదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాబురావు, అకడమిక్ ఇంచార్జ్ నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్ రెడ్డి, ఇతర బోధన సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

